మహబూబాబాద్ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27: అర్హులైన ప్రతి రైతుకూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘుపతిరెడ్డి అధ్యక్షతన అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.రెండు లక్షలలోపు ఉన్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని, వ్యవసాయ అధికారులు వారి సమస్యలను ప్రత్యేక కౌంటర్ల ద్వారా తెలుసుకుంటారన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, గ్రామ కార్యదర్శుల పాత్ర కీలకమని, ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ రాజశేఖర్, మండల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

ఇనుగుర్తి: మండలంలోని చిన్ననాగారంలో అనారోగ్యంతో బాధపడుతున్న బైరు వెంకటేశ్వర్లుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1.65లక్షల ఎల్‌వోసీ ఎమ్మెల్యే మురళీనాయక్ మంగళవారం అందజేశారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

గూడూరు: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. మంగళవారం టీయూడబ్ల్యూజె (ఐజేయూ) మండల ప్రథమ మహాసభ మండల అధ్యక్షుడు గుర్రపు ఏకాంబ్రం అధ్యక్షతన జరుగగా, ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

గంగారం, ఆగస్టు 27: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై డాక్టర్ ప్రత్యూషను అడిగి తెలుసుకున్నారు. ఓపీ, వైద్యుల రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య సెంటర్‌లో రోగులతో మాట్లాడి వైద్యసేవల గురించి తెసుకున్నారు. అదేవిధంగా గిరిజన బాలికల పాఠశాలను తనిఖీ చేసి 6 వతరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి అభినందించారు.తరగతి గదులు, పరిసరాలు, డైనింగ్ హాల్, కిచెన్‌రూం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మోనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్‌కు సూచించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులతో పాఠాలు చదివించారు. ఆదివాసీ గిరిజనులకు ప్రభుత్వం అందించిన హక్కు పత్రాలపై పంటరుణలు ఇప్పించాలని గ్రాడుయ్యేట్ కమిటీ అధ్యక్షుడు జెజ్జురి ఏసీకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అప్పారావు, ఏపీవో హరికృష్ణ, ఎంపీవో సత్యనారాయణ, హెఎం సుజాత, యాకలక్ష్మి పాల్గొన్నారు.

మున్సిపాలిటీ లో ఇంటి నంబర్లు జారీ చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27: మానుకోట మున్సిపల్ పరిధిలో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నంబర్లు ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యుడు రావుల రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ ఆఫీస్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి మాట్లాడారు. ఇంటి నంబర్లు లేకపోవడంతో పిల్లలకు కులం, ఆదాయం సర్టిఫికెట్లు రావడం లేదని, దీంతో చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యుత్ మీటర్ల బిల్లులు సైతం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పేదలకు ఇంటి నంబర్లు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో యాకయ్య, వెంకన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, DEVULAPALLY SHASHIREKHA (Old Name), W/o DEVULAPALLY KOTESHWAR, R/o. H.No.3-1-243/9/309, Kubera Homes, Kakatiya Colony, Hanumakonda City & Dist., Telangana State-506001., Hereby declare that I have changed my name as DEVULAPALLY BHAVANI (New Name) W/o DEVULAPALLY KOTESHWAR."

WANTED
jobs Apply Now!
★ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను.
Cell: 8121225656, 8885558638.
NTW-320314

PLOTS FOR SALE
★HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. వెంటనే సంప్ర: 9553255936.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గ్రామాల్లో పారిశుధ్య పనులు షురూ

నమస్తే ఎఫెక్ట్

నర్సింహులపేటలో బ్లీచింగ్ వేస్తున్న సిబ్బంది

నర్సింహులపేట, ఆగస్టు 27: మండల కేంద్రంతోపాటు జయపురం గ్రామంలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిన పడుతుండడంతో ఈనెల 26న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'పారిశుధ్యం అస్తవ్యస్తం' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన నిలిచిన మురుగునీటిలో ఆయిల్‌బాల్స్, బ్లీచింగ్ వేశారు. జయపురం గ్రామంలోని రోడ్లపై నిలిచిన మురుగు నీటిలో బ్లీచింగ్ వేయించారు. ఈ సందర్భంగా ఎంపీవో యాకన్న మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రహరీ నిర్మాణం కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

నమస్తే ఎఫెక్ట్

డీఎంహెచ్‌వో మురళీధర్

దంతాలపల్లి, ఆగస్టు 27: మండల పరిధిలోని దాట్ల గ్రామంలో పల్లె దవాఖానకు ప్రహరీ లేనందున గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని డీఎంహెచ్‌వో మురళీధర్ అన్నారు. పల్లె దవాఖాన వద్ద జరుగుతున్న కార్యక్రమాలపై మంగళవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పల్లె దవాఖాన' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా వైద్యాధికారి మాట్లాడారు. పల్లె దవాఖాన అవరణలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ సీసాలు, కిటికీ అద్దాలు పగులగొట్టడం వాస్తవమే అన్నారు. వైద్యసిబ్బంది దవాఖానలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటారని, తర్వాత సెక్యూరిటీ లేనందున జీపీ కార్యదర్శి, ప్రత్యేకధికారి చూసుకోవాలని చెప్పినట్లు పేర్కొన్నారు. దవాఖాన చుట్టూ ప్రహరీ నిర్మించాలని ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని డీఎంహెచ్‌వో తెలిపారు.

జనవిజ్ఞాన వేదిక మండల కమిటీ ఎన్నిక

మరిపెడ, ఆగస్టు 27: జనవిజ్ఞాన వేదిక మరిపెడ మండల కమిటీని మంగళవారం స్థానిక హైస్కూల్‌లో ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దయానంద్, కోశాధికారి శ్రీనివాస్ ఎన్నికల నిర్వహణాధికారులుగా వ్యవహరించారు. అధ్యక్షుడిగా బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా అయినాల నవీన్, కోశాధికారిగా లాల్‌చంద్, ఉపాధ్యక్షులుగా సుధాకర్, జనార్దనాచారి, గౌరవ అధ్యక్షులుగా రామచంద్రు, అనంతరావు, శ్రీనివాస్, కార్యదర్శులుగా స్వప్న, శ్రీనివాస్, వెంకన్న, సలహాదారుగా కాలునాయక్, కన్వీనర్‌గా వీరస్వామి, సోషల్ మీడియా కన్వీనర్‌గా తిరుమలరావును ఎన్నుకున్నట్లు తెలిపారు.

డీఈవోగా రాజేశ్వర్

డీఈవో రాజేశ్వర్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27: జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీగా విధులు నిర్వర్తిస్తున్న రాజేశ్వర్‌కు డీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ లింగయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో డీఈవోగా ఉన్న రామారావును ఏడీగా యథావిధిగా గతంలో పనిచేసిన చోటుకు బదిలీ చేసినట్లు పేర్కొన్నారు. రామారావు అవుట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులపై దురుసుతనం, పలు కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులకు మెమోలు జారీ, డీసీఈబీ ఎన్నిక విధానంలో సొంత నిర్ణయాలు తీసుకున్నారని పలుమార్లు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు టీచర్ల సంఘాలు ఫిర్యాదు చేశాయి. ఈ క్రమంలోనే రామారావును బదిలీ చేసినట్లు సమాచారం.

ముగ్గురిపై వరకట్న వేధింపుల కేసు

గార్ల, ఆగస్టు 27: అదనపు కట్నం కోసం వేధిస్తున్న ముగ్గురిపై గార్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఉప్పల చంద్రప్రకాశ్ ఎస్‌బీఐలో బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. పుల్లూరు గ్రామానికి చెందిన నవ్యను నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. కూతురు పుట్టిన తర్వాత అదనపు కట్నం కోసం మానసికంగా వేధిస్తున్నాడు. పెళ్లి సమయంలో రూ.5 లక్షల కట్నం ఇచ్చారని, మరో రూ.5లక్షలు అదనంగా తీసుకురావాలని భార్య నవ్యను వేధిస్తున్నాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త చంద్రప్రకాశ్, అత్త జ్యోతి, మామ భిక్షమయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు.

కురవి: కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

హామీలన్నీ అమలు చేస్తాం

విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

కురవి, ఆగస్టు 27: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కురవి మండలానికి చెందిన 70 మంది, సీరోలు మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున నాయకులు, అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బండి వెంకట్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, అంబటి వీరభద్రం, మోహన్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వీరభద్రం, భద్రయ్య, లక్ష్మయ్య, కే వీరన్న, బండి శ్రీను, ఎంపీడీవో వీరబాబు, తహసీల్దార్‌లు శారద, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు సంక్షేమ ఫలాలు..

మహబూబాబాద్ రూరల్: ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుందని విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, రైతులు అధైర్యపడొద్దన్నారు. అన్ని మండల వ్యవసాయ కేంద్రాల వద్ద రుణమాఫీ కాని రైతుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిందన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి

కురవి: ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్‌కు మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో కరెంటు, మరుగుదొడ్లు, నీటి సదుపాయం, బ్లాక్ బోర్డులు లేవని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే సమస్యలు పరిష్కరించి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వీరభద్రస్వామి ఆలయం బస్టాండులో సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. కమిటీ సభ్యులు వీరేందర్, నాయకులు గణేశ్, మహేందర్,సునీల్, ప్రభాస్ పాల్గొన్నారు.

తండ్రిపై కొడుకు గొడ్డలితో దాడి

కురవి, ఆగస్టు 27: మానవ సంబంధాలు మనీ సంబంధాలుగా మారిపోతున్నాయి. భూ తగాదాలో కన్నకొడుకు తండ్రిపై గొడ్డలితో దాడిచేసిన ఘటన సీరోలు మండలం చింతపల్లి శివారు కొత్తతండాలో మంగళవారం జరిగింది. తండావాసుల కథనం ప్రకారం.. బానోత్ బీమాకు స్వామి, సాగర్ ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు సాగర్‌కు పెళ్లి కాకపోవడంతో బీమా వద్దనే ఉంటున్నాడు. స్వామి భూమిని పంచుకొని వేరే ఉంటున్నాడు. కొన్నేళ్లుగా కొడుకుకు, తండ్రికి భూమి పంపకం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం తండ్రి భీమా ఇంట్లో ఎల్లమ్మ పండుగ చేసుకుంటుండగా తండ్రి భీమాకు, కొడుకు స్వామికి మధ్య గొడవ జరగగా కోపంతో స్వామి గొడ్డలి విసరడంతో భీమా నడుముకు తగిలింది. వెంటనే మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. సీరోలు ఎస్సై నగేశ్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

మహిళా భద్రత చట్టాలపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27: ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌లో షీ టీం ఎస్సై సునంద ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మహిళ సెల్ ఫోన్‌లో టీ సేఫ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. బస్సు, ఆటోల్లో ప్రయాణించేటప్పుడు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి మహిళకు వీటిపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆనందం, మహిళా కానిస్టేబుళ్లు, భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మానుకోట అభివృద్ధి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27: బీఆర్ఎస్ పార్టీ పాలనలో, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నాయకత్వంలో పది సంవత్సరాల్లో మానుకోటను ఎంతో అభివృద్ధి చేశారని పార్టీ జిల్లా నాయకుడు లునావత్ అశోక్ నాయక్, కత్తుల ఎలేందర్, దాము నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అనేక మంది పేదలకు చేయూత ఇస్తూ వారికి దవాఖానల్లో అయిన ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులు అందజేశారన్నారు. ఎక్కడో ఒక చోట సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో లోపం జరిగితే, అది మాజీ ఎమ్మెల్యే వల్ల జరిగిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. లోపాలు జరిగితే విచారణ చేయడానికి అధికారులు ఉన్నారని, అనవసరంగా బురద జల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలన్నారు. సమావేశంలో బాలునాయక్, నవీన్ నాయక్, నర్సింగ్, వెంకన్న, రామచందర్, సురేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బెల్లం వ్యాపారి బైండోవర్

నెల్లికుదురు, ఆగస్టు 27: అక్రమంగా నిషేధిత నల్లబెల్లం వ్యాపారం చేస్తున్న వ్యక్తిని మంగళవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై చిర్ర రమేశ్‌బాబు తెలిపారు. ఇనుగుర్తి మండలంలోని మీట్యా తండాకు చెందిన శంకర్ నల్లబెల్లం వ్యాపారం చేస్తుండగా రెండు సార్లు పట్టుబడ్డాడు. అతడి నుంచి క్వింటాళ్ల బెల్లం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. నిబంధనల మేరకు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27: పట్టణంలోని గాయత్రి ఆలయ పురోభివృద్ధి కోసం మంగళవారం మానుకోటకు చెందిన రిటైర్డ్ ఇంజినీర్ పరకాల విజయపాల్‌రెడ్డి- రమ దంపతులు రూ.1,00,116ను విరాళంగా ఆలయ అర్చకుడు జిలేంద్రచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అందజేశారు. అందజేశారు. విజయపాల్‌రెడ్డి స్ఫూర్తితో భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పరకాల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్ స్టార్టర్ అపహరణ

దంతాలపల్లి, ఆగస్టు 27: మండలంలోని బీరిశెట్టిగూడెంలో జీపీ విద్యుత్ మోటర్ స్టార్టర్, ఫీజులు, ఆటోమెటిక్ స్టార్టర్, బాక్స్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని నల్లాల బావికి ఏర్పాటు చేసిన మోటర్ స్టార్టర్‌ను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

చిన్నారుల దత్తతపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27: జిల్లా బాలరక్ష భవన్ ఆధ్వర్యంలో మంగళవారం బాలల పరిరక్షణ విభాగంలో చట్టబద్ధ దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ నాగవాణి మాట్లాడారు. చట్టబద్ధ దత్తత తీసుకోవడం వల్లే పిల్లలకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దత్తత తీసుకోవాలన్నారు. అక్రమ దత్తత వల్ల అనేక అనర్థాలు ఉంటాయన్నారు. వీరన్న, వెంకటేశ్, వెంకన్న, కల్యాణ్, ఉపేందర్ పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నిర్మాణ బాధ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం మాట్లాడారు. నేటి వరకు కేవలం 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, అనేక కొర్రీలు పెట్టడంతో రుణమాఫీ కావడం లేదన్నారు. అర్హులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పెరుగు కుమార్, వెంకన్న, నారాయణ, శ్రావణ్ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి ఆర్థిక సాయం

రేణేశ్వరిని సన్మానిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

పెద్దవంగర, ఆగస్టు 27: నిరుపేద కుటుంబానికి చెందిన సాయిని రేణేశ్వరి కొడకండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి ఉత్తమ మార్కులు సాధించి, బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. దీంతో స్వరాజ్ ఫౌండేషన్ చైర్మన్ జీ రాజేశ్‌నాయక్ మంగళవారం రూ.2వేల ఆర్థిక సాయం అందించి, విద్యార్థిని, తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో సతీశ్, పాషా, సంపత్, సందీప్, అశోక్, రోహిత్, రాము పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రజెంట్.. ఉపాధ్యాయుడు ఆబ్సెంట్

పాఠశాలకు హాజరైన విద్యార్థులు

డోర్నకల్, ఆగస్టు 27: మండలంలోని హూన్యతండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు మంగళవారం సెలవు పెట్టాడు. ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు సెలవు పెట్టడంతో విద్యార్థులు పాఠశాలకు హాజరై ఆడుకున్నారు. ఉదయం 11 గంటల వరకు పాఠశాలకు ఏ ఉపాధ్యాయుడు కూడా హాజరు కాలేదు. కాంప్లెక్స్ హెచ్ఎం వీరభద్రరావు వేరే ఉపాధ్యాయుడిని పంపించాల్సి ఉండగా, ఆలస్యంగా తెలుసుకున్నందున వేరే ఉపాధ్యాయుడిని పంపించినట్లు తెలిపారు.

పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

ఇనుగుర్తి, ఆగస్టు 27: ఉద్యోగులకు పాతపెన్షన్ విధానం కొనసాగించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. మంగళవారం మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు యూనిఫైడ్ పెన్షన్, గ్యారెంటీ పెన్షన్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం మభ్యపెడుతోందన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కురవి పీహెచ్‌సీలో ఎన్సీవీబీడీసీ సుధీర్‌రెడ్డి తనిఖీ

వైద్య శిబిరం వద్ద మాట్లాడుతున్న ఎన్సీవీబీడీసీ డాక్టర్ సుధీర్‌రెడ్డి

కురవి, ఆగస్టు 27: కురవి పీహెచ్‌సీని మంగళవారం ఎన్సీవీబీడీసీ డాక్టర్ సుధీర్‌రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. రిజిష్టర్లను పరిశీలించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, జ్వరపీడితులకు మలేరియా, డెంగ్యూ కిట్లతో పాటు రక్తపరీక్ష చేయాలని ఆదేశించారు. కురవి ఏకలవ్య గురుకుల పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని పరిశీలించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై వివరించారు. ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బంది ఉన్నా క్లాస్ టీచర్‌కు లేదా ఏఎన్ఎంకు తెలపాలన్నారు. గురుకుల పాఠశాలలో 86 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా, 11 మందికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి విరాజిత, సబ్ యూనిట్ ఆఫీసర్ ఒబిలిశెట్టి రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, హెల్త్ సూపర్‌వైజర్ రాజకుమారి, ఏఎన్ఎం నసీమా, పద్మ, ఆశ కార్యకర్తలు విజయ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బోధన అందించాలి

డీఐఈవో మనోహర్

నెల్లికుదురు, ఆగస్టు 27: ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక బోధన ఇవ్వాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సీహెచ్ మనోహర్ అధ్యాపకులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులు, అధ్యాపకుల హాజరు పట్టికలను పరిశీలించారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో విద్యార్థులు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు ప్రతిరోజూ కళాశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులు సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత మనదేనని గుర్తుకు చేశారు. కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత బోధనలు ఆచరణీయం

పెద్దవంగర, ఆగస్టు 27: త్రైత సిద్ధాంత బోధనలు మానవాళికి ఆచరణీయమని ప్రబోధ సేవాసమితి హిందూ సిద్ధాంత జ్ఞాన వేదిక కర్తలు గణేశ్, ఉడుత సంపత్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని త్రైత సిద్ధాంత కర ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక తొర్రూరు కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణుడి శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశార